క్లుప్తంగా

5 నుంచి ఇస్కాన్ కార్యక్రమాలు

శ్రీకాకుళం కల్చరల్: పొన్నాడ బ్రిడ్జి వద్దనున్న ఇస్కాన్ జగన్నాథ మందిర్ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీ నుంచి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో నిర్వాహకులు తెలియజేశారు. 5న ఇస్కాన్ గవర్నింగ్ బాడీ కమిటీ జాతీయ అధ్యక్షురాలు రేవతి రమణ ప్రభూ శ్రీకాకుళం వస్తున్నారన్నారు. ఈ మేరకు సాయంత్రం 5 గంటలకు 80 అడుగుల రోడ్డులోని ఆనందమయి ఫంక్షన్ హాల్‌లో ప్రవచనాలు ఉంటాయన్నారు. అలాగే 6న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నామ సంకీర్తన యజ్ఞం, పిదప త్రిభంగా నంద ప్రభూచే ప్రహ్లాద మహారాజు ఉపదేశములపై ప్రవచనం ఇస్కాన్ మందిరంలో ఉంటుందన్నారు. అదేవిధంగా 7న సాయంత్రం 5 గంటల నుంచి మహానగర హరినామ సంకీర్తన ఉంటుందని భక్తులంతా తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

ప్రారంభమైన సామ్రాజ్య లక్ష్మీ యాగం



యాగం ప్రారంభ పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో వేంచేసిన ఉమారుద్ర కోటేశ్వరస్వామి దేవాలయం ఆధ్వర్యంలో బుధవారం నుంచి సామ్రాజ్య లక్ష్మీ యాగ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని నాడీ జ్యోతిష్యుడు, హోమ సహస్రావదాని రామానంద నాథ మురపాక కాళిదాసు యాజి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాగ నిర్వహణతో అందరికీ శుభాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మునగవలస సుకన్య, ప్రధాన అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి, సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి క్షీరాభిషేకం



ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని బలగ అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి క్షీరాభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు దేవరకొండ శంకరనారాయణ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి చిరంజీవులు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హయాంలో అభివృద్ధి



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మండల పరిధిలోని కిల్లిపాలెం, విశాఖ ఏ కాలనీ, పెదపాడు పరిసర ప్రాంతాల్లో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. దీనిలో భాగంగా సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



కొంగరాంలో అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండలంలోని ఎచ్చెర్ల, కొంగరాం, ధర్మవరం గ్రామాల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డులు ఆవిష్కరించారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణ, కొండరాం సర్పంచ్ గుండ భాగ్యశ్రీ, పార్టీ నాయకులు గుండ రవి, అల్లు సూర్య నారాయణ, మండల పరిషత్ విప్ బగ్గు రాజారావు పాల్గొన్నారు.

అయోధ్య అక్షతలు పంపిణీ

గార: మండలంలోని వత్సవలస గ్రామంలో అయోధ్య రాముని అక్షతలు బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ తెలుకోటి అప్పారావు ఆధ్వర్యంలో శ్రీరామ భక్తులు ఇంటింటికీ అందజేశారు. అదేవిధంగా బూరవెల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు పండి యోగీశ్వరరావు ఆధ్వర్యంలో అక్షతలు పంపిణీ చేశారు.

పింఛన్‌దారుల్లో ఆనందం

- పింఛన్లను పంపిణీ చేసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్




రణస్థలం: పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ లబ్ధిదారులకు పెంచిన పింఛన్‌తో సంక్రాంతి ముందే వచ్చిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెంచిన రూ.3వేల పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ చెప్పిన మాట ప్రకారం శత శాతం సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశారన్నారు. ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు రాయిపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, రణస్థలం ఎఫ్ఎస్‌సీఎస్ అధ్యక్షుడు కిల్లారి రమణ, నాయకులు లంకలపల్లి ప్రసాద్, గొర్లె అప్పలనర్సునాయుడు, కరిమజ్జి భాస్కరరావు, జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శతశాతం హామీలు అమలు..

ఎచ్చెర్ల క్యాంపస్: రాష్ట్రంలో పారదర్శికంగా ప్రభుత్వ పథకాలు శాత శాతం హామీలు అమలు చేశామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం రూ.3000లకు పెరిగిన వైఎస్సార్ సామాజిక పింఛన్లు, కొత్త పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నేతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు అభిమానం పొందారన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హులకు ప్రభుత్వ పథకాలు అంజేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినిరెడ్డి, ఎంపీపీ మొదలవలస చిరంజీవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, ఎంపీడీఓ రమాదేవి, వెలుగు ఏపీఎం రమణమూర్తి, పంచాయతీరాజ్ ఉద్యోగులు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కిల్లారి నారాయణరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ మూగి శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ నాయకులు మురళీధర్‌బాబా, రాంబాబు, డొంక వెంకటరమణ, బోర సాయిరాం పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుదాం



మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- చేసిన మేలు వివరించండి
- కేడర్‌కు మంత్రి ధర్మాన పిలుపు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు కేడర్ సిద్ధమవ్వాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. మండల పరిధి చింతాడలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో తండేవలస, శిలగాం శింగువలస, అలికాం, పొన్నాం, నవనంబాడు, బైరివానిపేట, బట్టేరు, లంకాం, గూడేం పంచాయతీలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో రెండు నెలల్లో ఎన్నికలు వచ్చే అవకాశాలు ఉన్నాయని, కేడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చంద్రబాబు చేసిన మోసాన్ని సైతం ప్రజలకు గుర్తు చేయాలన్నారు.

అన్నివర్గాలకు మేలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందని మంత్రి ధర్మాన తెలియజేశారు. ఎన్నికల సమయాల్లో బూత్ కో–ఆర్డినేటర్లు శ్రద్ధగా పనిచేయాలని సూచించారు. కొన్ని మీడియా సంస్థలు స్వార్థ ప్రయోజనాలు కోసం పనిచేస్తున్నాయని, వారు రాసే రాతలను ఎవరూ పట్టించుకోవద్దని పిలుపునిచ్చారు. పాదయాత్రంలో ఇచ్చిన హామీ మేరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్‌ను రూ.3000 లకు పెంచారని తెలియజేశారు. అలాగే నాలుగున్నరేళ్లలో అన్ని వసతులతో కూడిన కాలనీలను నిర్మించామని, రూ.500 కోట్ల వెచ్చించి శ్రీకాకుళం నియోజకవర్గంలో పేదల కోసం భూములు కొన్నామన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడైనా ఒక్క సెంటు భూమి కొనుగోలు చేశారా అని ప్రశ్నించారు. మరోసారి అధికారంలోకి వచ్చేవిధంగా అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞానంతో వ్యక్తిత్వ వికాసం



మాట్లాడుతున్న జిల్లా యువజన సర్వీసులశాఖ సీఈఓ ప్రసాదరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విజ్ఞానంతో వ్యక్తిత్వ వికాసం సాధ్యమని జిల్లా యువజన సర్వీసులశాఖ సీఈఓ బి.ప్రసాదరావు అన్నారు. దుప్పలవలస డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో బుధవారం యువ పర్యాటక క్లబ్ ఏర్పాటు చేశారు. వ్యక్తిత్వ వికాసం, పరీక్షల సన్నద్ధంపై అతిథులు అవగాహన కల్పించారు. చరిత్ర, విజ్ఞాన, విహార ప్రాంతాల పరిశీలన వల్ల క్షేత్రస్థాయి విజ్ఞానం కలుగుతుందన్నారు. పరిశోధన, పరిశీలనకు ఇది దోహదపడుతుందన్నారు. ప్రతీ విద్యార్థి ఇష్టంగా చదవాలని, ప్రశ్నపత్రం అవగాహన చేసుకుని జవాబులు రాయాలని సూచించారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.సుధ మాట్లాడుతూ శ్రమించి చదివితే విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకుంటారన్నారు. జిలా పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు మాట్లాడుతూ ప్రతీ విద్యా సంస్థలో పాఠశాల స్థాయి నుంచి యువ పర్యాటక క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పర్యాటక రంగంలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 250 క్లబ్‌ల ఏర్పాటు చేశామన్నారు. ప్రిన్సిపాల్ దువ్వాడ దేవేంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

బీసీ సంఘ న్యాయవాదుల కృషి అభినందనీయం



డైరీను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ఆంధ్రప్రదేశ్ బీసీ న్యాయవాదుల సంఘం నేతల కృషి అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు కితాబునిచ్చారు. పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం 2024 సంవత్సరం డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, మూడో అదనపు జిల్లా ఫ్యామిలీ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్ పాల్గొన్నారు.

పరామర్శ..



రామకృష్ణంనాయుడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలంలోని సీతంపేట రేషన్ డిపో డీలర్ శాసపు రామకృష్ణంనాయుడు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

రణస్థలం: మండలంలోని పైడిభీమవరం సబ్ స్టేషన్ల పరిధిలో ఈ నెల 5న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.బయ్యాన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారువ, వరిశాం, పైడిభీమవరం ఫీడర్ల పరిధిలో మరమ్మతులు చేపట్టనున్నామన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

కంఠ వేణుకు విశిష్ట పురస్కారం



అవార్డును అందుకుంటున్న కంఠ వేణు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): జిల్లాలో గత 25 సంవత్సరాలుగా దళిత, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న సామాజిక ఉద్యమకారుడు, ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కంఠ వేణుకి అంబేడ్కర్ జీవిత సాఫల్య పురస్కారం లభించింది. సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా జాతీయ బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జీవిత సాఫల్య పురస్కారాన్ని దళితసేన జాతీయ అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి జేబీ రాజు మనం ఫౌండేషన్ అధ్యక్షుడు చక్రవర్తి చేతులమీదుగా కాకినాడలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కంఠ వేణు మాట్లాడుతూ భవిష్యత్‌లో మరింత బాధ్యతాయుతంగా బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తానన్నారు. ఆయనకు ఎయిమ్ రాష్ట్ర నాయకుడు తైక్వాండో శ్రీను, బహుజన పాటల తూటా ఉదయ్ భాస్కర్, ఆదాడ మోహనరావు, పిట్ట చంద్రపతిరావు, యజ్జల గురుమూర్తి, రాయి వేణుగోపాల్, బడియా కామరాజులు అభినందనలు తెలియజేశారు.

క్రికెట్ జట్టు ప్రకటన



క్రీడాకారులతో ప్రిన్సిపాల్, ఎంపిక బోర్డు ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 7 నుంచి 16 వరకు తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని హిందుస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ విద్యా సంస్థలో జరగనున్న సౌత్‌జోన్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్టును బుధవారం చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బుధవారం ప్రకటించారు. గత నెల 30, 31 తేదీల్లో ఈ ఎంపికలు నిర్వహించారు. 16 కళాశాలల నుంచి 70 మంది క్రికెటర్లు హాజరు కాగా ప్రతిభ ఆధారంగా 15 మంది తోకూడిన తుదిజట్టును ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో కులశేఖర్, జ్ఞానతేజ, జాన్‌పాల్, సాయి యశ్వంత్, పవన్‌కుమార్, జయంత్, యశ్వంత్, అభయ్‌నాయుడు, వరుణ్‌తేజ్‌రెడ్డి, తేజ, జశ్వంత్, చైతన్య, సాహిత్, దినేష్, జయంత్, సునీల్ ఉన్నారు. వీరిని ప్రిన్సిపాల్ డాక్టర్ యండ శ్రీనివాసరావు, నిర్వహణ కార్యదర్శి బాలాజీ అభినందించారు.

మహిళా సాధికారతకు పెద్దపీట



ఆటోను అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మహిళలు స్వశక్తిగా ఎదిగేందుకు వైఎస్సార్ ఆసరా, చేయూత వంటి ఎన్నో పథకాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. పెదయామలపేట గ్రామానికి చెందిన యామల శాంతి రూ.3,35,190 సున్నా వడ్డీతో ఆటోను రుణ వాయిదాల పద్ధతిలో పొందడం సంతోషదాయకమన్నారు. ఆమెకు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణంలో ఆటో రిక్షాను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా రాష్ట్ర ప్రభుత్వ అడుగులు వేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు చెందిన డబ్బులను మహిళల అకౌంట్లలోనే వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఏపీఎం రత్నం, సీసీలు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యంతో సమాజాభివృద్ధి



సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంపూర్ణ ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎండ రమేష్, లాయర్ శ్యామ్ అన్నారు. నగరంలోని 21వ డివిజన్ వంశధార గెస్ట్ హౌస్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ చల్ల ఓబులేసు, హెల్త్ ఆఫీసర్ వెంకటరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ధ్యేయంగా..!



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెతో నగరంలోని 16వ వార్డు గొంటివీధి సచివాలయం పరిధిలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎంఏ రఫీ చర్యలు తీసుకున్నారు. బుధవారం చెత్తను స్వయంగా వాహనాల్లోకి ఎక్కించి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెత్తను తరలించడానికి వాహనం ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజారోగ్యం దృష్ట్యా చెత్తను తొలగించడం జరిగిందన్నారు. ఆయనతో పాటు కె.ఎస్.అమానుల్లా, మున్ను, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, రమణ, శివ, గోవింద్ మాదిగా, బరాటం శ్రీనివాసరావు, గొంటి జగదీష్, అంజిబాబు, తిరుమల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ)

సావిత్రీబాయి పూలే జీవితం ఆదర్శనీయం



శ్రీకాకుళం కల్చరల్: సావిత్రీబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మునాయుడుపేటలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది



శ్రీకాకుళం న్యూకాలనీ: సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి తదితరులు



జి.సిగడాం: అద్వాన్నంపేట ఎంపీపీ పాఠశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



శ్రీకాకుళం రూరల్: పాత్రునివలస మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

సావిత్రీబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శనీయమని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో సావిత్రీబాయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయునిగా పనిచేస్తూ బాలికల విద్య కోసం ప్రత్యేక పాఠశాలలను నిర్మించిన మహోన్నతురాలు అని కొనియాడారు. పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్

పశువులకు టీకాలు



పశువుకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల: లావేరు మండలంలోని పెద్ద లింగాలవలస గ్రామంలో పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పశువులకు వెటర్నరీ అసిస్టెంట్ గొర్లె గోపాలరావు టీకాలు వేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు లుకలాపు అప్పలనాయుడు, సెక్రటరీ మడ్డి రమణ, ఉప సర్పంచ్ బొబ్బాది గోవింద, దన్నాన రాంబాబు, ఇప్పిలి కృష్ణ, చందక నాగరాజు, జగ్గరోతు రాము తదితరులు ఉన్నారు.

గార: పశువుల గాలికుంటు వ్యాధికి అందజేస్తున్న ముందస్తు నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడీ గొలివి రాజశేఖర్ అన్నారు. మండలంలోని తూలుగు పంచాయతీలో ఆవులు, గేదెలకు ముందస్తు టీకాలను ఉచితంగా వేయడం జరిగింది. కార్యక్రమాన్ని సర్పంచ్ కొయ్యాన నాగభూషణం ప్రారంభించారు. అన్ని పంచాయతీల్లో టీకాలు వేయడం జరుగుతుందని ఏడీ తెలిపారు.

కళాశాల నూతన భవనాల పరిశీలన

గార: మండలంలో కొంగపట్నంలోని కోకావారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మిస్తున్న కళాశాల అదనపు తరగతి భవనాలను ఎంపీపీ గొండు రఘురామ్ బుధవారం పరిశీలించారు. రూ.1.90 కోట్లతో ఈ భవనాలను నిర్మిస్తున్నారు. త్వరలోనే ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పీస గోపి తదితరులున్నారు.